



# క్రైమ్ మిర్రర్ ®

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

శుక్రవారం 24-04-2026




సమాజంలో ఎలాంటి ఆదరణలేక ఆర్థికంగా చితికిపోయిన అభాగ్యులకు ప్రభుత్వం మంజూరు చేసే కొత్త చేయూత పింఛన్లు నిపివేయడంతో వేలాది మందికి ఎదురుచూపులు తప్పడంలేదు. పెన్షన్ల కోసం అభాగ్యులకు ఎదురు చూపులు తప్పడం లేదు. పేద వర్గాలకు చెందిన అనేకమంది ఇప్పటికే పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు.



# చేయూత ఏదీ?

### అన్ని అర్హతలున్నా.. అందని 'ఆసరా'
### కొత్త పెన్షన్లు కొరకై సంవత్సరాలుగా ఎదురుచూపు
### ఆర్థిక ఇబ్బందులు పడుతున్న దరఖాస్తుదారులు
### ఆదుకోవాలని ప్రభుత్వానికి వేడుకోలు

02

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో దరఖాస్తు చేసుకున్న వారు కొందరైతే, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో అప్లయ్ చేసుకున్న వారు మరి కొందరు ఉన్నారు. వీరంతా తమకు పెన్షన్లు ఎప్పుడు వస్తాయా అని ఎదురు చూస్తున్నారు తప్ప వారి ఆశలు తీరే పరిస్థితి మాత్రం కనిపించడం లేదు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తాము అధికారంలోకి వస్తే పింఛన్ల డబ్బులను పెంచుతామని హామీ ఇచ్చింది. కానీ, ఇప్పటికీ అది నెరవేరలేదు. దీంతో ప్రస్తుతం పింఛన్ పొందుతున్న వారు కూడా పెరిగే పింఛన్ కోసం ఎదురు చూస్తూనే ఉన్నారు.

క్రైమ్ మిర్రర్,హుజూర్ నగర్ (పాలకీడు)

---

### ఆర్టీసీ సమ్మెలో ఉద్రిక్తత..

## నిప్పంటించుకున్న ఆర్టీసీ డ్రైవర్

ప్రాణాపాయ స్థితిలో డ్రైవర్ శంకర్ గౌడ్

ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా

రాష్ట్రవ్యాప్తంగా నిరసన జ్వాలలు

ఆత్మహత్యాయత్నానికి ప్రభుత్వమే పూర్తి

బాధ్యత వహించాలి : ఎమ్మార్ యాదవ్



# పీసీ ఘోష్ నివేదిక రాజకీయ కక్షతో రూపొందించిందే

- కాళేశ్వరం పై హైకోర్టు ఇచ్చిన తీర్పును బీఆర్ఎస్ పార్టీ స్వాగతిస్తుంది
- పీసీ ఘోష్ కమిషన్‌పై హైకోర్టు స్టే, హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి గట్టి చెంపపెట్టు
- కాంగ్రెస్ ప్రభుత్వం రాక్షస పాలన నడుపుతోంది రాజకీయ కక్షల సాధింపు
- రైతులకు నీరు ఇవ్వాల్సింది పోయి ప్రాజెక్ట్‌ను నిర్లక్ష్యం చేశారు
- ముఖ్యమంత్రి కుట్రలు కుతంత్రాలు మాని ఆరు గ్యారంటీల అమలుపై దృష్టి పెట్టాలి
- తెలంగాణ లో ఆర్టీసీ సమ్మెతో ప్రజలకు ఇబ్బందులు
- తెలంగాణలో ఒక్క కుటుంబం అయినా సంతోషంగా ఉందా?
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ ఆడుతున్నారు
- కేసీఆర్ కాలంలో అభివృద్ధి ఇప్పుడు అధోగతి జీహెచ్ఎంసీ పరిధిలో ప్రజా సమస్యలు తీవ్రం
- ప్రజల సమస్యలపై దృష్టి లేదు, ప్రతిపక్షాలపై దాడులే
- మౌలిక వసతులపై కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించాలి
- కాళేశ్వరం లాంటి ప్రాజెక్ట్ ప్రపంచంలో లేదు, కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై బీఆర్ఎస్ ప్రశంసలు
- బిఆర్ఎస్ నేత ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం

05

# రామన్నపేటలో నిర్వహిస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయండి

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ పిలుపు**

**రామన్నపేట, ఏప్రిల్ 23(క్రైమ్ మిర్రర్):** నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట గడ్డ, అనేక భూమి, కూలీ ఉద్యమాలు నడిచిన రామన్నపేట మండల కేంద్రంలో మే 18, 19 తేదీలలో నిర్వహిస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ పిలుపునిచ్చారు. గురువారం రామన్నపేట మండల కేంద్రంలోని వ్యవసాయ కార్మికుల కూలీ వాడలో మహాసభల ప్రచారం నిమిత్తం ముద్రించిన " కరపత్రం " ను సంఘం నాయకత్వం మరియు వ్యవసాయ కార్మికులతో కలిసి ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ్మ మాట్లాడుతూ 1936 లో భూమి లేని పేదలకు ప్రభుత్వ మరియు మిగులు భూములు పంచాలని, కూలీ పెంచాలని, కులవివక్షత, అంటరానితనం నిర్మూలించాలని, అసమానతలు లేని సమాజం రావాలని ఉద్దేశంతో మహనీయులు పుచ్చలపల్లి సుందరయ్య వ్యవసాయ కార్మిక సంఘాన్ని నిర్మాణం చేశాడని తెలిపారు. నాటి నుండి నేటి వరకు గ్రామీణ వ్యవసాయ కూలీల, పేదల సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతుందని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో భూమిలేని పేదలను సమీకరించి వేలాది ఎకరాల ప్రభుత్వ భూములను పంచిన చరిత్ర వ్యవసాయ కార్మిక సంఘానికి ఉన్నదని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు పెరగాలని గ్రామాలలో పెద్ద ఎత్తున సమ్మెలు నిర్వహించి కూలీ రేట్ల పెంపులో కూడా సంఘం కీలక పాత్ర పోషించింది తెలిపారు. 2005లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఆనాటి ప్రభుత్వం తీసుకురావడంలో వామపక్ష పార్టీలతో కలిసి అనేక ఉద్యమాలు చేపట్టిందని నర్సింహ



తెలియజేశారు. అనేక పోరాటల చరిత్ర కలిగిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా 3వ మహాసభలు రామన్నపేటలో నిర్వహిస్తున్న సందర్భంలో మహాసభల జయప్రదం కోసం అన్ని వర్గాల ప్రజలు తగిన సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర కమిటీ సభ్యులు జెల్లెల పెంటయ్య మాట్లాడుతు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభల సందర్భంగా ఉపాధి రక్షణ కోసం గ్రామ గ్రామాన ప్రచార జాతాలు నిర్వహించి మే 18న వందలాది మంది వ్యవసాయ కార్మికులతో రామన్నపేటలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని, జిల్లా వ్యాప్తంగా 300 మంది ప్రతినిధులతో 18 ,19న మహాసభలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ బహిరంగ సభకు, మహాసభలకు ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి బి. వెంకట్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు, ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యండి జహంగీర్ ముఖ్య అతిధులుగా పాల్గొంటున్నారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు మేడి ముకుందం, కార్యదర్శి కందుల హనుమంతు, సిఐటియు మండల కార్యదర్శి గొరిగె సోములు, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు గాదె నరేందర్, వ్యవసాయ కార్మికులు మేడి అంజమ్మ, మమత, చంద్రమ్మ , రాములమ్మ , గాదె పద్మ , గోర్ల అండాలు , జాన్సీ , గాదె పద్మ , బందెల ముత్యాలి , గట్టు అనిత పాల్గొన్నారు.

# హరీష్ రావును కలిసి శుభాకాంక్షలు తెలిపిన మాద్రి పృథ్వీరాజ్



**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 23:** జస్టిస్ పిసి. ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు స్టే విధించడం, అలాగే మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు, హరీష్ రావులకు న్యాయ విజయం లభించడం ముఖ్య పరిణామంగా భావిస్తున్నామని బిఆర్ఎస్ యువ నేత మాద్రి పృథ్వీరాజ్ అన్నారు. ఈ నేపథ్యంలో గురువారం హరీష్ రావును కలిసిన మాద్రి పృథ్వీరాజ్ ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ... ఘోష్ కమిషన్ విషయానికి వస్తే ఇది కాంగ్రెస్ పార్టీకి చెందిన కమిషన్‌లా వ్యవహరించిందని విమర్శించారు. రేవంత్ సర్కారు టీఆర్ఎస్ పార్టీని ఇరకాటంలో పెట్టి ఇబ్బంది పెట్టడానికి ఏర్పాటు చేసిన కమిషన్ తప్ప, ప్రజలకు ఉపయోగపడే విధంగా పని చేయలేదని అన్నారు. ఈ అంశంపై కాలయాపన చేయడం కంటే ప్రజలకు మేలు చేసే పనులపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి, పటాన్‌చెరు మాజీ కార్పొరేటర్ కుమార్ యాదవ్, ఎండిఆర్ యువసేన సభ్యులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# చేయూత ఏది..?

తమ ఎదురు చూపులు ఎప్పుడు ఫలిస్తాయోనని ఉత్కంఠతో ఉన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో కొత్త చేయూత పెన్షన్స్ మంజూరు చేస్తామని ప్రకటించడంతో మళ్లీ ఆశలు చిగురించాయి. సూర్యాపేట జిల్లా పాలకవీడు మండల వ్యాప్తంగా దరఖాస్తులు కుప్పలుతెప్పలుగా వస్తున్నాయి. ప్రస్తుతం కొనసాగుతున్న ప్రజాపాలన 99 రోజుల కార్యక్రమంలో భాగంగా చాలామంది దరఖాస్తులు అందజేస్తున్నారు. గ్రామసభల్లో కొత్త పింఛన్లు మంజూరు చేయాలని కోరుతున్నారు. గత ఆరేండ్లుగా వచ్చిన దరఖాస్తులను ప్రభుత్వం పెండింగ్లో పెట్టింది. దీంతో ఆభాగ్యులకు చేయూత అందక ఆర్థికంగా అవస్థలు పడుతున్నారు. మందుగోలీలకు, ఇతర ఖర్చులకు చెయ్యి చాచాల్సిన దుస్థితి నెలకొంది. ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అభాగ్యుల పట్ల చిన్నచూపు చూస్తోంది. కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి చేయూత పింఛన్లు నిలిపివేయడంతో అర్హులైన దరఖాస్తుదారు ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారు. గత ఆరేండ్ల కింద బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త పింఛన్లు మంజూరు చేస్తామని ఆన్లైన్ లో దరఖాస్తులు స్వీకరించింది. మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం సైతం ప్రజాపాలన ద్వారా వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరిస్తోంది. కానీ ఇప్పటివరకు వాటికి మోక్షం లభించడంలేదు. అభాగ్యులకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆర్థిక సహకారం అందకపోవడంతో మండలంలో వందల మంది పింఛన్ల కోసం ఎదురుచూస్తున్నారు. ఇటీవల ప్రభుత్వం కొత్త పింఛన్లు మంజూరు చేస్తామని అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో నిధులు కేటాయించడంతో ఆశలు చిగురిస్తున్నాయి.

# ఆర్టీసీ సమ్మెలో ఉద్రిక్తత..నిప్పంటించుకున్న ఆర్టీసీ డ్రైవర్

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** ఆర్టీసీ సమ్మెలో పాల్గొన్న డ్రైవర్.. ఆత్మహత్యాయత్నం చేసుకోవడం ఇప్పుడు తీవ్ర దుమారం రేపుతోంది. నిరసన చేస్తున్న ఆ ఆర్టీసీ డ్రైవర్.. తన ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. దీంతో అతడి శరీరం బాగా కాలిపోయింది. అది గమనించిన తోటి కార్మికులు.. అతడిని కాపాడే ప్రయత్నం చేశారు. హుటాహుటిన ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటన ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. నర్సంపేట డిపో డ్రైవర్ శంకర్ గౌడ్కు ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా వెంటనే మెరుగైన వైద్యం అందించాలని మహాదేవపూర్ బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ఎమ్మార్ యాదవ్ డిమాండ్ చేశారు. శంకర్ గౌడ్ ఆత్మహత్యాయత్నం గురించి స్పందించిన ఎమ్మార్ యాదవ్ ఆర్టీసీ కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ..ఈ ఆత్మహత్య సంఘటనకు ఆర్టీసీ యాజమాన్యం, ప్రభుత్వాలే బాధ్యత వహించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముఖ్యమంత్రి స్పందించాలని కోరారు, సమ్మె డిమాండ్లను పరిష్కరించి, సమ్మెను విరమింపచేయాలని కోరుతూ అన్ని డిపోలలో నెలకొన్న ఉద్రిక్త వాతావరణాన్ని తొలగించి కార్మికులకు ప్రశాంత వాతావరణం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే కార్మికవర్గమంతా క్షణికావేశానికిలోను కాకుండా ఎలాంటి అఘాయిత్యాలు చేసుకోవద్దని, ధైర్యంగా ఉండాలని సూచించింది. ఆత్మహత్యలతో సమస్యలు పరిష్కారం కావని ఐకమత్యంతో ప్రశాంత వాతావరణంలో కొట్లాడి డిమాండ్లను సాధించుకోవడానికి అన్నారు.



# నిరుపేదల సొంతింటి కల సాకారం: పిన్నింటి రఘునాథరెడ్డి

▫ గద్దెరాగడిలో ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ



**రామకృష్ణాపూర్ ఏప్రిల్ 23(క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇందిరమ్మ ఇళ్ల పథకం'తో పేదల సొంతింటి కల నెరవేరుతోందని మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథరెడ్డి అన్నారు.క్యాతనపల్లి మున్సిపాలిటీ 8వ వార్డు గద్దెరాగడికి చెందిన బింగి మంజుల,అంజయ్య దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి బుధవారం ఆయన భూమిపూజ చేసి,పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా రఘునాథరెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి గూడు కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ఇప్పటికే తొలి విడతలో రాష్ట్రవ్యాప్తంగా 4 లక్షల ఇళ్లను మంజూరు చేశామని,త్వరలోనే రెండో విడతలో మరో 4 లక్షల ఇళ్లను మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినట్లు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, మాజీ జిల్లా అధికార ప్రతినిధి వోడ్నాల శ్రీనివాస్, నాయకులు ఆకుల వెంకటస్వామి,కటుకూరి సత్యనారాయణ రెడ్డి, నేరెళ్ల చంద్రయ్య,ఉటూరి రాజానర్సు, చందు, కూనరపు శివ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విద్యా విలువలపై డాక్టరేట్

▫ మందమర్రి యువతి డా. బాసాని మంజుల ప్రతిభ

**మందమర్రి,ఏప్రిల్ 23 (క్రైమ్ మిర్రర్):** మందమర్రి దొర్లబంగ్ల ప్రాంతానికి చెందిన డా. బాసాని మంజుల ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ పూర్తి చేసి ప్రతిభ చాటారు. "నేటి విద్యా వ్యవస్థ,విద్యార్థుల్లో విలువల పెంపొందించడంలో దాని పాత్ర" అనే అంశంపై ఆమె పరిశోధన నిర్వహించి డాక్టరేట్‌ను అందుకున్నారు.ఉస్మానియా విశ్వవిద్యాలయంకు చెందిన ప్రొఫెసర్ డాక్టర్ సి.హెచ్. వంశీధర్ మార్గదర్శకత్వంలో ఆమె చేసిన పరిశోధనలో విద్యా వ్యవస్థలో విలువల ప్రాధాన్యత,విద్యార్థుల వ్యక్తిత్వ వికాసంలో విద్య పాత్ర వంటి అంశాలను విశ్లేషణాత్మకంగా పరిశీలించారు. కుటుంబ ప్రోత్సాహమే విజయానికి మూలం డా. మంజుల తండ్రి బాసాని రాజలింగు సింగరేణి సంస్థలో కోల్‌కట్టర్‌గా పనిచేసి పదవీ విరమణ పొందారు.తల్లి గృహిణి. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఉన్నత విద్యను అభ్యసించిన ఆమె, భర్త సూర కృష్ణమాల్ (ఎస్ఐ) సహకారంతో పరిశోధనను విజయవంతంగా పూర్తి చేశారు. అభినందనలు వెల్లువ గురువులు,స్నేహితుల సహకారంతోనే ఈ విజయాన్ని సాధించానని డా. మంజుల తెలిపారు. ఆమె సాధించిన విజయంపై కుటుంబ సభ్యులు, బంధువులు,స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# మానవత్వం చాటుకున్న చిన్ననాటి మిత్రులు..

▫ సురేంద్ర చారి కుటుంబానికి ఆర్థిక సహాయం.

**మహబూబ్ నగర్ (క్రైమ్ మిర్రర్):** చిన్ననాటి స్నేహం కేవలం ఆటపాటలకే పరిమితం కాదని, కష్టాల్లో ఉన్నప్పుడు ఒకరికొకరు తోడుగా నిలవడమే నిజమైన స్నేహానికి నిదర్శనమని 2003 బ్యాచ్ మిత్రులు నిరూపించారు. తమతో కలిసి చదువుకుని, ఎన్నో జ్ఞాపకాలను పంచుకున్న సురేంద్ర చారి ఇకలేరనే వార్తను జీర్ణించుకోలేకపోయిన మిత్రులు, ఆయన మరణంతో ఆ కుటుంబం ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను గమనించారు. వెంటనే అందరూ ఏకమై తమ వంతు సహాయంగా చందాలు సేకరించి, ఆ మొత్తాన్ని నేరుగా బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు సురేంద్ర చారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. ఆపదలో ఉన్న మిత్రుడి ఇంటికి వెళ్లి ఆర్థికంగా చేయూతనివ్వడమే కాకుండా, నైతిక మద్దతును అందించిన పదవ తరగతి బ్యాచ్ మిత్రుల సామాజిక స్పృహను, వారి మధ్య ఉన్న విడదీయలేని అనుబంధాన్ని చూసి వస్కుల



గ్రామస్తులు, మిడ్జిల్ మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఏనాడో పాఠశాల విద్య ముగిసినా, నేటికీ అదే బంధాన్ని కొనసాగిస్తూ ఆపన్న హస్తం అందించిన ఈ స్నేహితుల బృందం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచింది. స్నేహితులు రాజమల్లయ్య, బి.శ్రీను, డి.రవి, శ్రీను, రాజు, నవీన్, వినోద్, అరుణ్, ఆనంద్, ఎస్. రాఘవేందర్, కొండయ్య, నరసింహ, డి.రవి యాదవ్, రవి గౌడ్, ఎం.రాజు, కె.మధు, సి.పాండు, అంజి దోనూర్, బి. సతీష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల న్యాయమైన పోరాటానికి బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఖమ్మం డిపో ఎదుట ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ సంఘీభావం

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం చేపట్టిన సమ్మెకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా కమిటీ తరపున సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ ప్రకటించారు. గురువారం ఖమ్మం ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా నిర్వహిస్తున్న డ్రైవర్లు, కండక్టర్లు మరియు ఇతర సిబ్బంది వద్దకు ఆయన వెళ్లి వారితో కలిసి నిరసనలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా తాతా మధుసూదన్ మాట్లాడుతూ.. "తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఆర్టీసీ కార్మికుల పట్ల ప్రస్తుత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సమంజసం కాదు. కార్మికులు అడుగుతున్న డిమాండ్లు అత్యంత న్యాయమైనవి. ముఖ్యంగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న వేతన సవరణ (గ=జ) బకాయిలను వెంటనే చెల్లించాలని" డిమాండ్ చేశారు. కార్మికుల పొట్ట కొట్టే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తే ఊరుకోబోమని, బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ వారికి వెన్నుముకగా ఉంటుందని స్పష్టం చేశారు. చర్చల పేరుతో కాలయాపన చేస్తూ కార్మికులను ఇబ్బందులకు గురిచేయడం మానుకోవాలని హితవు పలికారు. సమ్మె వల్ల సామాన్య ప్రజలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత



వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, భారీ సంఖ్యలో ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు తమ మద్దతు కొనసాగుతుందని ఆయన పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, పగడాల నాగరాజు, నాయకులు ఉప్పల వెంకటరమణ, ముత్యాల వెంకటప్పారావు, జిల్లా మైనారిటీ అధ్యక్షులు తాజుద్దీన్, నాయకులు మహమ్మద్ రఫ, చామకూరి రాజు, లింగనబోయిన సతీష్ మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

# లింగోజిగూడెం జడ్పీహెచ్ఎస్ లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**చౌటుప్పల్,ఏప్రిల్ 23, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మండలం, లింగోజిగూడెం గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ లో గురువారం ఘనంగా గ్రాడ్యుయేషన్ వేడుకలును పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూరెళ్ళ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కూరెళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ... విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని మంచి ఫలితాలు సాధించడం పాఠశాలకు గర్వకారణమని తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత విద్యలో మరింత మెరుగైన విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుంటూ, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం వల్ల ఈ స్థాయికి చేరుకున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డ్స్ అందజేశారు.



విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. తల్లిదండ్రులు ఉపాధ్యాయుల కృషిని అభినందించారు. తల్లిదండ్రులు,అతిథులు విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ భవిష్యత్తులో విద్యలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాధవరెడ్డి, అరుణ, పురుషోత్తమాచారి విజయలక్ష్మి , రమేష్ రెడ్డి , అనిల్ కుమార్ రెడ్డి , దేవేందర్ పాల్గొన్నారు.



# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మోడల్ ఎప్‌సెట్ ప్రతిభా పరీక్ష విజయవంతం


- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం. ప్రవీణ్

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మోడల్ ఎప్‌సెట్ (జుూ్రాజజు) ప్రతిభా పరీక్ష స్థానిక శ్రీచైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో విజయవంతంగా నిర్వహించబడింది. రానున్న ఎప్‌సెట్ పరీక్షల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేందుకు నమూనా పరీక్షలు ఎంతో ఉపయోగకరమని ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు పేర్కొన్నారు. ఈ మోడల్ పరీక్ష ద్వారా విద్యార్థులు తమ స్థాయి అంచనా వేసుకుని, బలహీనమైన అంశాలను గుర్తించి మరింత శ్రమిస్తే విజయాన్ని సులభంగా సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి టి. ప్రవీణ్ మాట్లాడుతూ, ప్రముఖ విద్యావేత్త చుక్కా రామయ్య పర్యవేక్షణలో ప్రశ్నాపత్రాన్ని రూపొందించి, విద్యార్థులకు ప్రామాణిక పరీక్ష అనుభవం కల్పించే విధంగా నిర్వహించామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల ప్రయోజనాల కోసం ఇలాంటి కార్యక్రమాలను ఎస్ఎఫ్ఐ కొనసాగిస్తుందని చెప్పారు. ఈ పరీక్షకు ఖమ్మం జిల్లాలోని పలు కళాశాలల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. పరీక్ష నిర్వహణకు సహకరించిన కళాశాల యాజమాన్యానికి, ఉపాధ్యాయులకు ఎస్ఎఫ్ఐ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వంకాయల రాజు జిల్లా ఉపాధ్యక్షులు దొంతబోయిన వెంకటేష్ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ, డాక్టర్ సుదర్శన్ జిల్లా కమిటీ సభ్యులు సుశాంత్ జిల్లా నాయకులు లోకేష్, వేణు, భరత్ ఉదయ్ మహేష్ పూజిత, త్రివేణి, రాగిణి, శ్వేతా నవ్య, శివాని, కళాశాల లెక్చరర్స్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్లో భగీరథ మహర్షి జయంతి వేడుకలు

- భగీరథ మహర్షి పట్టుదల ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తుంది...
- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు

**యాదాద్రి జిల్లా, ఏప్రిల్ 23, క్రైమ్ మిర్రర్ :** భగీరథ మహర్షి పట్టుదలకు ప్రతీక అని , త్యాగం, పట్టుదల ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తాయని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు అన్నారు. గురువారం కలెక్టర్ సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో భగీరథ మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి తో కలిసి హాజరై, జ్యోతి ప్రజ్వలన గావించి మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. భగీరథ మహర్షి గంగా నదిని స్వర్గం నుంచి భూమిపైకి తీసుకువచ్చిన గొప్ప తపస్వి అని కొనియాడారు. అనంతరం అధికారులు, కుల సంఘాల ప్రతినిధులు, కార్యదర్శులు, అధ్యక్షులు, తదితరులు ఆయన చిత్రపటానికి అంజలి ఘటించి, నివాళులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి సాహితీ , ఫుడ్ సేఫ్టీ అధికారి స్వాతి,కుల సంఘాల నాయకులు, పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.



# భగీరథ మహర్షిని స్మరించుకోవడం మనందరి బాధ్యత..

- భగీరథ మహర్షి అందరికీ ఆదర్శం..
- ఘనంగా భగీరథ మహర్షి జయంతి వేడుకలు
- రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** కఠోరమైన దీక్షతో దివి నుంచి భువికి గంగను రప్పించిన మహనీయుడు శ్రీభగీరథ మహర్షి అని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ కొనియాడారు.గురువారం సగర కుల గురువు భగీరథ మహర్షి జయంతి వేడుకలను సగర ఉప్పర సంఘం నాయకులు బల్గూరి శ్రీనివాస్ సాగర్ ఆధ్వర్యంలో మైలార్ దేవులపల్లి డివిజన్ లోని శివాజీ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...భగీరథ మహర్షిని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరు జీవితంలో లక్ష్యాన్ని చేరుకునేందుకు కృషి చేయాలన్నారు.భగీరథుడి వారసులైన ఉప్పర కులానికి చెందిన వారి సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసిందన్నారు.బీసీ కార్పొరేషన్ ద్వారా వారికి రుణాలు మంజూరు చేయనున్నట్టు చెప్పారు.పూర్వ పితామహులకు స్వర్గప్రాప్తి కల్పించడానికి దివి నుంచి గంగను భూమిపైకి వచ్చేలా చేశారని భగీరథ మహర్షిని కొనియాడారు.ఈ సందర్భంగా ఆ మహనీయుడిని స్మరించుకోవడం మనందరి బాధ్యత అన్నారు.మహర్షి భగీరథ నిశ్చల సంకల్పానికి ప్రతీకగా నిలిచిన వ్యక్తిత్వం,ప్రతి పౌరునికీ స్ఫూర్తిదాయకం.లక్ష్యం పట్ల అంకితభావం,పట్టుదల ఉంటే ఎంతటి కష్టమైన పనినైనా సాధించవచ్చని, భగీరథుని జీవితం యువతకు గొప్ప సందేశమని తెలిపారు.ఎవరైనా కష్ట పట్టుదలతో అనుకున్నది సాధిస్తే..వారిని భగీరథునితో పోలుస్తారన్నారు.సమాజ హితం కోసం ఆనాడు భగీరథుడు అవిశ్రాంతంగా కృషి చేసి నేటి సమాజానికి కూడా ఆదర్శ ప్రాయుడయ్యారని కొనియాడారు.-భగీరథ మహర్షి పట్టుదల స్ఫూర్తిదాయకం..సగర ఉప్పర సంఘం నాయకులు బల్గూరి శ్రీనివాస్ సాగర్భగీరథ మహర్షి పట్టుదల స్ఫూర్తిదాయకమని సగర ఉప్పర సంఘం నాయకులు బల్గూరి శ్రీనివాస్ సాగర్ అన్నారు.ప్రభుత్వం సగరులకు రాజకీయ రంగంలో అవకాశాలు కల్పించాలని కోరారు.ఆర్థికంగా సామాజికంగా తోడ్పాటును అందించాలని డిమాండ్ చేశారు.సగరుల సమస్యల పరిష్కారం,హక్కుల సాధనకు చైతన్యంగా ముందుకెళ్లాలన్నారు. కఠోర శ్రమ చేసి దేనినైనా సాధించగలమని భగీరథ మహర్షి నిరూపించారని,ఆయన్ను స్ఫూర్తిగా తీసుకుని సగర యువత లక్ష్యాలను సాధించాలని సూచించారు.భగీరథుడి స్ఫూర్తితో సగరులు అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు.సగరుల కృల వృత్తి అయిన గృహాలు నిర్మించడంలో అధిక శాతం పనులు,కాంట్రాక్టర్లుగా సగరులకే అవకాశం కల్పించాలని,ప్రభుత్వ సంక్షేమ పథకాలలో సగరులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని బల్గూరి శ్రీనివాస్ సాగర్ కోరారు.లేబర్ కార్డుల జారీపై అధికారులతో సగరులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయించాలని విజ్ఞప్తి చేశారు.భగీరథ మహర్షి జయంతి వేడుకల్లో మైలార్ దేవులపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టి.ప్రేమ్ గౌడ్,సగర సంఘం నాయకులు,సగరులు ఆర్కతల రవీందర్ సాగర్,బాల్ రాజ్ సాగర్,మహేష్ సాగర్,ప్రసాద్,నరేష్ సగర,గోపాల్ నగర,భాస్కర్ సగర,గోపి సగర,రవి సగర,రాజు సగర,కొండలు సగర,కిరణ్ సగర,దేవేందర్ సగర,విక్రమ్ సగర,ఓంకార్ సగర,శ్రీకాంత్ సగర,సగర బంధువలు, తదితరులు పాల్గొన్నారు.

# యశోద హాస్పిటల్ లో గొంతు క్యాన్సర్ కు రేడియేషన్ థెరపీతో అరుదైన చికిత్స

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం యశోద మెడికల్ సెంటర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఖమ్మం ప్రాంతం చెందిన 86 సంవత్సరాల వృద్ధురాలు శ్వాస తీసుకోవడంతో ఇబ్బంది పడుతూ గొంతు నొప్పితో బాధపడుతూ హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్ ను సంప్రదించంగా అక్కడ వైద్య బృందం యం ఆర్ ఎల్ ఐ ఎన్ ఏ సి రేడియేషన్ థెరపీలో సరికొత్తదైన పరికరం తో అరుదైన శాస్త్ర చికిత్స అందించామని తెలిపారు . ఆమె గొంతులో ఒక పెద్ద కణితి శ్వాస మార్గానికి అడ్డుగా ఉన్నట్లు గుర్తించారు . ఆమెకు అత్యవసరంగా ట్రాకియోస్టమీ ( శ్వాసనాళికను తెరవడం) చేశారు . తదుపరి పరీక్షలలో హైపోఫారింజియల్ క్యాన్సర్ స్వరపేటికకు (లారింక్సు) వ్యాపించి , అడ్డంకిని కలిగిస్తున్నట్లు తేలింది . అంతటి వృద్ధాప్యం మరియు బలహీనమైన ఆరోగ్య పరిస్థితిలో , ఉపశమన చికిత్స మాత్రమే చేయగలమని , నయం చేయడం కష్టమని భావించారు . సాధారణ పద్ధతిలో చికిత్స చేయడం సవాలుతో కూడుకున్నది . మొదట ఆమెను ఐసియులో స్థిరీకరించి , క్యాన్సర్ను నిర్ధారించడానికి పి ఈ టి సి టి (ౣజుజు) స్కాన్ మరియు బయాప్సీతో నెమ్మదిగా పరీక్షించారు . ఆమె వయస్సు మరియు ఆరోగ్య పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని , రేడియేషన్ థెరపీ ఒక్కటే మార్గం కావడంతో తరువాత దాని కొంచెం సైడ్ కి తరలించారు . ఆమెకు కొద్ది రోజుల్లోనే హైపోఫ్రాక్షనేటెడ్ రేడియోథెరపీతో చికిత్స అందించారు . ఆమె క్రమంగా తీవ్ర అనారోగ్యం నుండి కోలుకుని మళ్లీ నడవడం ప్రారంభించారు . చికిత్స పూర్తయిన 3 నెలల తర్వాత చేసిన ఫాల్ అప్లో ఆమె క్యాన్సర్ నుండి పూర్తిగా విముక్తి పొందారని అన్నారు . మెదడు కణితులు , ప్రోస్టేట్ , ఊపిరితిత్తులు , కాలేయం క్యాన్సర్ల వంటి వాటికి 5 రోజుల్లో క్యాన్సర్ చికిత్స . ఆసుపత్రి సందర్శనలను తగ్గించడం మరియు రోగి ఒత్తిడిని తగ్గించడం . దుష్ప్రభావాలు లేవు అన్ని వయసుల వారికి సురక్షితం , 90 ఏళ్ల వయస్సు గల రోగులకు కూడా సురక్షితంగా చికిత్స చేయవచ్చు . వీ= ౌ×చీూజ తో ప్రపంచ క్యాన్సర్ సంరక్షణలో భారతదేశం ఒక పెద్ద ముందడుగు వేసింది . ఈ సాంకేతికత కచ్చితత్వం మరియు భద్రతను మెరుగుపరచడమే కాకుండా , ఒకప్పుడు నయం చేయడం అసాధ్యం అని భావించిన క్యాన్సర్లకు చికిత్స చేయడం ద్వారా రోగులకు ఆశను కూడా ఇస్తుంది,“ అని డాక్టర్ ప్రదీప్ కరుమంచి అన్నారు . భారతదేశంలో వీ= ౌ×చీూజ కు మార్గదర్శకులుగా నిలవడం ఆంకాలజీలో ఒక గొప్ప ముందడుగును సూచిస్తుంది . ఈ కార్యక్రమంలో డాక్టర్ వినీత్ ఇలాపురం , వీతీ. శ్రీధర్ రావు , బాల కృష్ణ , నాగార్జున పాల్గొన్నారు .



# పీసీ ఘోష్ నివేదిక రాజకీయ కక్షతో రూపొందించిందే

- కాళేశ్వరం పై హైకోర్టు ఇచ్చిన తీర్పును బీఆర్ఎస్ పార్టీ స్వాగతిస్తుంది
- పీసీ ఘోష్ కమిషన్‌పై హైకోర్టు స్టే, హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి గట్టి చెంపపెట్టు
- కాంగ్రెస్ ప్రభుత్వం రాక్షస పాలన నడుపుతోంది రాజకీయ కక్షల సాధింపు
- రైతులకు నీరు ఇవ్వాల్సింది పోయి ప్రాజెక్ట్‌ను నిర్లక్ష్యం చేశారు
- ముఖ్యమంత్రి కుట్రలు కుతంత్రాలు మాని ఆరు గ్యారంటీల అమలుపై దృష్టి పెట్టాలి
- తెలంగాణ లో ఆర్టీసీ సమ్మెతో ప్రజలకు ఇబ్బందులు
- తెలంగాణలో ఒక్క కుటుంబం అయినా సంతోషంగా ఉందా?
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ ఆడుతున్నారు
- కేసీఆర్ కాలంలో అభివృద్ధి ఇప్పుడు అధోగతి జీహెచ్ఎంసీ పరిధిలో ప్రజా సమస్యలు తీవ్రం
- ప్రజల సమస్యలపై దృష్టి లేదు, ప్రతిపక్షాలపై దాడులే
- మౌలిక వసతులపై కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించాలి
- కాళేశ్వరం లాంటి ప్రాజెక్ట్ ప్రపంచంలో లేదు, కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై బీఆర్ఎస్ ప్రశంసలు
- బిఆర్ఎస్ నేత ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 23:** కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై తెలంగాణ హైకోర్టు తాజా తీర్పును స్వాగతిస్తున్నామని పటాన్‌చెరు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వి. ఆదర్శ్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం పటాన్‌చెరు లోని ఇన్స్పెక్షన్ బంగ్లాలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు స్టే విధిస్తూ, ఆ నివేదిక ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించడం ప్రభుత్వం చేపట్టిన రాజకీయ కక్షసాధింపులకు గట్టి చెంపపెట్టుగా నిలిచిందని అన్నారు. ఆ నివేదిక నిజానిజాలను ప్రతిబింబించకుండా రాజకీయ దురుద్దేశాలతో రూపొందించబడిందని ఆయన విమర్శించారు. గత మూడు సంవత్సరాలుగా కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై చేసిన ఆరోపణలు న్యాయస్థానం ముందు బట్టబయలయ్యాయని, రైతులకు నీరు అందించాల్సిన ప్రభుత్వం ప్రాజెక్ట్‌ను నిర్లక్ష్యం చేసి ఇబ్బందులకు గురిచేసిందని పేర్కొన్నారు. అదేవిధంగా, ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలుపై దృష్టి సారించాలని, రైతు బంధు, రైతు భీమా పథకాలను సమర్థంగా కొనసాగించాలని ఆయన సూచించారు. అలాగే ప్రజాపాలనపై దృష్టి పెట్టాలని, ఆర్టీసీ సమ్మె కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, తెలంగాణలో అవసరమైన అన్ని ప్రాంతాల్లో మక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదర్శ్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇకనైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయాలు పక్కనపెట్టి రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మాజీ జడ్పీటీసీ సభ్యుడు గడీల శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డప్పటి నుండి నేటి వరకు తెలంగాణలో రాక్షస పాలన నడుస్తుందని అన్నారు. దానికి నిదర్శనం బుధవారం నాడు హైకోర్టు కాళేశ్వరం, పీసీ ఘోష్ కమిషన్‌పై ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ పార్టీకి రెఫరెండంగా భావిస్తున్నామని ఆయన అన్నారు. కక్షపూరితంగా, ఓటుకు నోటు కేసులో జైలుకు వెళ్లిన వ్యక్తి తనతో పాటు ఇతరులను కూడా జైలుకు పంపాలనే ధోరణిలో కేసీఆర్, హరీష్ రావు లపై అనేక మంది అధికారులపై ఒక కమిషన్ ఏర్పాటు చేసుకున్నారని అన్నారు. ఒక రాజకీయ పార్టీ కమిటీ వేసినట్లుగా పీసీ ఘోష్ కమిటీని వేశారని విమర్శించారు. ప్రజలకు జవాబుదారితనం చెప్పాల్సింది పోయి కక్షపూరితంగా ఘోష్ కమిటీని వేయడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ కమిటీ ద్వారా కేసీఆర్, హరీష్ రావు, అధికారుల పై తప్పుడు నివేదిక సమర్పించి వారిని ఇబ్బందులకు గురిచేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్రలకు తెరలేపాడని విమర్శించారు. ఆ తప్పుడు నివేదికను బుధవారం రాష్ట్ర హైకోర్టు తప్పుపడుతూ వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని తీర్పు ఇవ్వడం పై హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల ఏర్పాటు పై దృష్టి సారించాలని శ్రీకాంత్ గౌడ్





సూచించారు. కాళేశ్వరం పై బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలపై అప్పట్లో ప్రపంచవ్యాప్తంగా సందర్శకులు వచ్చి వాకబు చేసుకొని వెళ తుండగా, రేవంత్ రెడ్డి మాత్రం కుళ్లు, కుతంత్రాలు, మోసపూరితంగా మంచి చేసిన వారికి చేడు చేసే విధంగా ప్రవర్తిస్తున్నాడని విమర్శించారు. ఇలాంటి చర్యల వల్ల హైకోర్టు, సుప్రీం కోర్టు గతంలో ఎన్నోసార్లు రేవంత్ రెడ్డికి మొట్టికాయలు వేసిన సంగతి గుర్తు చేశారు. అయినా రేవంత్ రెడ్డికి బుద్ధి రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రోజు తెలంగాణ ప్రజలను అనేక అంశాలపై ముఖ్యమంత్రి నరకయాతనకు గురిచేస్తున్నారని విమర్శించారు. తెలంగాణలో ఒక్క కుటుంబం అయినా సంతోషంగా ఉందా అని ప్రశ్నించారు. పుట్టిన పసికందు నుండి పండు ముసలి వరకు రేవంత్ రెడ్డి చేసిన పాపాల ఫలితాన్ని అనుభవిస్తున్నారని అన్నారు. అనుభవం లేని పాలన వల్ల తెలంగాణ ప్రజలు ప్రతి రోజు నరకం అనుభవిస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలతో ప్రజలు ఆనందంగా ఉండేవారని గుర్తుచేశారు. కానీ రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లలో తెలంగాణ ప్రజలను అధోగతి పాలుచేసిందని విరుచుకుపడ్డారు. తెలంగాణకు ముఖ్యమంత్రి వల్ల వ్యాపారస్తులు రావడం లేదని అన్నారు. ముఖ్యమంత్రిగా ఇన్ని తప్పులు చేసిన రేవంత్ రెడ్డి ఏమి సాధించాలనుకుంటున్నారో ప్రజలకు చెప్పాలని ఘాటుగా స్పందించారు. ఇక స్థానిక కాంగ్రెస్ నేతలపై కూడా విమర్శలు చేశారు. వారికి సవాలు విసిరారు. తడి బట్టలతో గుళ్ల తిరగడం కాకుండా, పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడటం మానుకోవాలని హితవు పలికారు. అడ్డమైన భాష మాట్లాడి పనికిమాలిన టెన్షన్ సృష్టించడం మానాలని సూచించారు. ప్రజలు మీ నుండి ఇది కోరుకోవడం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై పనిచేయాలని సూచించారు. అనంతరం జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలను బాల్‌రెడ్డి మాట్లాడుతూ... రేవంత్ రెడ్డికి ఇబ్బంది వచ్చినప్పుడల్లా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తారని విమర్శించారు. దాంతో బీఆర్ఎస్ నేతలను, శ్రేణులను ఇబ్బంది పెట్టడం తప్ప రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా కనిపించడం లేదన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో అనేక ఇబ్బందులు ఉన్నాయని అన్నారు. కాలనీలలో డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. ప్రజలు ధ్రువీకరణ పత్రాల కోసం బొల్లారం కార్యాలయానికి వస్తే ఇవ్వకుండా, అక్కడి నుంచి అమీన్పూర్‌కు పంపిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. పంచాయతీలను మున్సిపాలిటీలుగా మార్చి ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ... ప్రపంచంలో తెలంగాణలో ఉన్నట్లుగా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ఎక్కడా లేదన్నారు. లక్ష కోట్లతో ప్రాజెక్ట్ నిర్మించి ప్రజలకు అంకితం చేసిన నేత కేసీఆర్ అని కొనియాడారు. హరీష్ రావు అక్కడే ఉండి, అక్కడే నిద్రిస్తూ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని పర్యవేక్షించారని తెలిపారు. అప్పటి గవర్నర్ నరసింహన్ హరీష్ రావును మెచ్చుకుని ఆయన పేరును "కాళేశ్వర్ రావు" గా మార్చుకోవాలని సూచించినట్టు గుర్తుచేశారు. రెండు సంవత్సరాల్లో రెండు పిల్లర్లను కూడా మరమ్మత్తు చేయలేని రేవంత్ రెడ్డి, కేసీఆర్‌కు భయపడి జగిత్యాల సభ రోజే కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించారని విమర్శించారు. వచ్చే రెండేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని నేతలు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య యాదవ్, కౌన్సిలర్లు నవీన్ కుమార్, సురేష్, సతీష్, రవీందర్, మాజీ కౌన్సిలర్ రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ యువ నాయకులు పృథ్వీరాజ్, మాణిక్ యాదవ్, బీఆర్ఎస్ సర్కిల్ ప్రెసిడెంట్ పరమేష్ యాదవ్, డివిజన్ ప్రెసిడెంట్ బూన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రకాశ్ చారి, జగన్నాథ్ రెడ్డి, గణేష్, మాజీ సర్పంచ్ ఖాదిర్ తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా ఆలయ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

- అధ్యక్షులుగా గౌరిశెట్టి అశోక్ ప్రమాణ స్వీకారం

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని సాయిబాబా దేవాలయం నూతన అధ్యక్షులుగా గౌరిశెట్టి అశోక్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గురువారం అధ్యక్షులు కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్య అతిథులు మాజీ ఎంపిటిసి బెలిదేనాగేశ్వర్, గౌరవధ్యక్షులుగా సోమనబోయిన సతీష్ ముదిరాజ్, గౌరవ సలహాదారుగా డాక్టర్ దశరథ, దంతూరి సత్తయ్య, ఉపాధ్యక్షులుగా బోళ్ళ రామచంద్రయ్య, పోకల రమేష్ ప్రధాన కార్యదర్శిగా పంజాల రమేష్, కోశాధికారిగా చీకటిమల్ల వెంకటేశ్వర్లు సహాయ కార్యదర్శులుగా గజ్జల అమరేందర్, రేగూరి అమరేందర్, ప్రచార, కార్యదర్శిగా కూర నరసింహ, కార్యవర్గ సభ్యులుగా బుంగమట్ల ఆనంద్, బుంగమట్ల కిష్టయ్య, మురారిశెట్టి కృష్ణమూర్తి, బచ్చు శ్రీనివాస్, నువ్వుల శ్రీనివాస్ సిలోజు శ్రీరాములు, రచ్చ శ్రీనివాస్, దోగిపర్తి సంతోష్, గజ్జల శ్రీధర్, బోళ్ల శ్రీనివాస్ లలిత, అవిశెట్టి సంతోష్, గుండా బాలాజీ, బోడ కుమారస్వామి, తాళ్ల శ్రీనివాస్, చింతల ప్రశాంత్, ని ఎన్నుకోవడం జరిగింది.





# చలివేంద్రం ప్రారంభం

**చండూరు, క్రైమ్ మిర్రర్:** వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని చండూరు మున్సిపాలిటీ కార్యాలయము ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలి వేంద్రం (ఉచిత తాగునీటి కేంద్రం) ను గురువారం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ప్రారంభించారు. మున్సిపాలిటీ కార్యాలయము ముందు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో జంతువులు, పక్షుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వాటర్ ట్యాంక్స్ వద్ద వాటర్ టబ్స్ (నీటి తొట్టెలు) ఏర్పాటు చేశారు. విపరీతంగా ఎండలు ఉన్నందున ప్రజల దాహార్తిని తీర్చుటకై మరియు డీహైడ్రేషన్, హీట్ స్ట్రోక్ వంటి సమస్యలను నివారించుటకై ఏర్పాటు చేయడమైందని ప్రజలు ఈ సౌకర్యాలను వినియోగించుకోవాలి చైర్మన్ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఎల్. మల్లేశం, కౌన్సిల్ సభ్యులు బుషిపాక వాసు, జెల్ల ధనమ్మశ్రీనివాసు, కోడి సుష్మవెంకన్న, కో-ఆప్షన్ సభ్యులు షేక్ ఖలీల్, మొగుదాల సత్తమ్మవెంకన్న , వార్డ్ ఆఫీసర్స్ జి. శ్రీరాములు, బి. సాయిరాం, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ ఎమ్. అరవింద్ రెడ్డి, వాటర్ మెన్స్, బిల్ కలెక్టర్స్, ఎలక్ట్రిషియన్స్, కార్యాలయ సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

## వాసవి మాత జయంతిని అధికారికంగా ప్రకటించడం హర్షనీయం

- కాంగ్రెస్ పార్టీ నాయకుడు పొద్దుటూరు అశోక్ గుప్తా

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీ వాసవి మాత జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం ఎంతో హర్షనీయమైన విషయమని రంగారెడ్డి కల్వకుర్తి నియోజకవర్గం వెల్జాల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పొద్దుటూరి అశోక్ గుప్తా అన్నారు.



గురువారం నాడు ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఏర్పాటు చేశారని అదేవిధంగా శ్రీ వాసవి మాత జయంతిని ప్రభుత్వ లాంఛనాల ప్రకారం అమ్మవారి జయంతిని నిర్వహించేందుకు అధికారిక ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర ఆర్యవైశ్యుల తరపున ధన్యవాదాలు తెలియజేశారు ఆర్యవైశ్యులంతా ఎల్లప్పుడూ కాంగ్రెస్ వైపే ఉన్నారని పేర్కొన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైశ్యులకు ఎన్నో సహాయ సహకారాలు అందిస్తున్నారని పేర్కొన్నారు.

# ‘రఘురాం’ సంకల్పం.. పల్లెల్లో వికాసం

- **రూ.8.50 కోట్లతో గ్రామాల రూపురేఖల మార్పునకు ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి కృషి**
- **పల్లె ముంగిట ప్రగతి బాటే లక్ష్యంగా ఖమ్మం జిల్లాలో ఉపాధి హామీ (ఎంజీఎన్ఆర్ఈజీఎస్)నిధులతో మౌలిక వసతుల వెల్లువ**
- **నిరంతరం పర్యవేక్షించాలని, నాణ్యతగా పూర్తి చేయాలని ఉన్నతాధికారులకు రామసహాయం ఆదేశాలు**

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** జిల్లాలో పల్లె సీమలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అడుగులు వేస్తున్నారు. ఎంజీఎన్ఆర్ఈజీఎస్ (వీ+చీ=జు+ూ) 2025-26 నిధుల ద్వారా జిల్లా వ్యాప్తంగా మౌలిక వసతుల కోసం విశేష కృషి చేస్తున్నారు. రూ. 8.50 కోట్ల భారీ అంచనా వ్యయంతో 199 పనులకు శ్రీకారం చుట్టి, తనదైన ముద్ర వేస్తున్నారు. సింగరేణి మండలానికి సింహభాగం ఈ నిధుల కేటాయింపులో ఎంపీ రఘురాం రెడ్డి సింగరేణి (కారేపల్లి) మండలానికి ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చారు. జిల్లాలోనే అత్యధికంగా ఈ ఒక్క మండలానికే రూ. 152.50 లక్షల నిధులను కేటాయించారు. ఇక్కడ మొత్తం 34 అభివృద్ధి పనులను చేపట్టడం ద్వారా మండలంలోని గ్రామాల రూపురేఖలను మార్చేందుకు ఆయన భారీగా నిధులు వెచ్చించారు. మండలాల వారీగా నిధులు, పనుల వివరాలు ఇలా.. జిల్లాలోని అన్ని మండలాల అభివృద్ధికి సమానంగా నిధులు పంపిణీ చేస్తూ ఎంపీ చొరవ చూపారు. తల్లాడ మండలానికి రూ. 95 లక్షలు (23 పనులు), బోనకల్ మండలానికి రూ. 78.50 లక్షలు (18 పనులు), కల్లూరుకు రూ. 58.50 లక్షలు (15 పనులు), ముదిగొండకు రూ. 53.50 లక్షలు (12 పనులు), చింతకాని మండలానికి రూ. 50 లక్షలు (13 పనులు) మంజూరు చేశారు. అలాగే రఘునాధపాలెం మండలానికి రూ. 42 లక్షలు (9 పనులు), వైరాకు రూ. 40.50 లక్షలు (11



పనులు), కొణిజర్లకు రూ. 35 లక్షలు (10 పనులు), మధిరకు రూ. 22.50 లక్షలు (6 పనులు), సత్తుపల్లికి రూ. 22 లక్షలు (7 పనులు) కేటాయించారు. వీటితో పాటు ఎన్కూరుకు రూ. 16 లక్షలు (4 పనులు), వేంసూరుకు రూ. 15 లక్షలు (4 పనులు), తిరుమలాయపాలెం మండలానికి రూ. 13 లక్షలు (3 పనులు), ఎర్రుపాలెంకు రూ. 12.50 లక్షలు (3 పనులు), ఖమ్మం రూరల్‌కు రూ. 10 లక్షలు (2 పనులు), పెనుబల్లి మండలానికి రూ. 9.50 లక్షల (2 పనులు) నిధులతో అభివృద్ధి పనులు చేపట్టారు. రూ. 1.50 కోట్లతో పాలేరు నియోజకవర్గంలో..ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి మండలాలకు సంబంధించి రూ. 1,00,50,000నిధులతో మాలిక వసతుల కల్పనకు శ్రీకారం చుట్టగా..అభివృద్ధి పనులు ఇప్పటికే పురోగతిలో ఉన్నాయి. నిరంతరం పర్యవేక్షించాలంటూ.. ఉన్నతాధికారులకు ఎంపీ ఆదేశాలు మంజూరైన 199 పనుల్లో ఇప్పటికే 157 పనులకు సంబంధించిన ప్రక్రియ పూర్తయ్యింది. ప్రస్తుతం 43 పనులు శరవేగంగా పురోగతిలో ఉండగా, 51 పనులు ఇప్పటికే పూర్తి కావచ్చాయి. అభివృద్ధి పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, నిర్దేశిత గడువులోగా వంద శాతం పనులు పూర్తి కావాలని ఎంపీ రఘురాం రెడ్డి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి పనిని ఆయన వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తూ, ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తుండటంతో పల్లెల్లో ప్రగతి పరుగులు పెడుతోంది. ఎంపీ ప్రత్యేక కృషి పట్ల సర్పంచ్ లు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పీసీ ఘోష్ కమిషన్‌పై హైకోర్టు తీర్పు హర్షణీయం

- **గత, ప్రస్తుత ప్రభుత్వాల పాలనను ప్రజలు గమనిస్తున్నారు**
- **విమర్శలు మాని, సద్వినియోగంతో ప్రజలకు మేలు చేయాలి : ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** పీసీ ఘోష్ కమిషన్‌పై హైకోర్టు తీర్పు హర్షణీయమని, ఇప్పటికైనా ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో దెబ్బతిన్న భాగాలను తక్షణమే మరమ్మతు చేసి చెరువులు, కాలువలు నింపి రైతులకు సాగునీరు అందించడంతోపాటు మిషన్ భగీరథను, నిరంతర విద్యుత్ సరఫరా, రైతు సంక్షేమ పథకాలను సమర్థవంతంగా నిర్వహించాలని మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లెలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సబితా ఇంద్రారెడ్డి పత్రిక సమావేశంలో మాట్లాడుతూ కోర్టు తీర్పు పై ధన్యవాదాలు తెలియజేస్తూ, సమాజంలో కొన్ని ప్రభుత్వాలు అధికారం అహంకారంతో వ్యవహరిస్తూ, రాజకీయ ప్రతీకారంతో కేసులు పెడుతున్న ఈ పరిస్థితుల్లో, ఈ తీర్పు వారికి ఒక గట్టి హెచ్చరికగా నిలుస్తుందని, కేసీఆర్ ఎలాంటి తప్పు చేయలేదని న్యాయస్థానం విశ్వసించడంతో నమ్మకం మరింత బలపడిందని, తెలంగాణ ప్రజలు కూడా ఇదే విషయాన్ని చాలా కాలం క్రితమే అర్థం చేసుకున్నారు. రాజకీయంగా లక్ష్యంగా చేసుకుని కేసులు, విమర్శలు, ఆరోపణలు చేసినా కేసీఆర్ తెలంగాణ ప్రయోజనాల కోసం పనిచేసే నాయకుడని, ముఖ్యంగా రైతుల సంక్షేమం కోసం ఆయన చూపిన శ్రద్ధ, ఏ సమావేశం జరిగినా, రైతుల సమస్యలపై చర్చించేవారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఈ ప్రాంతంపై అనేక అనుమానాలు వ్యక్తమయ్యాయి. కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తెలంగాణ అభివృద్ధి ప్రతి రంగంలో కొత్త దిశలో సాగింది. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులలో ఒకటి, రైతులకు నీటిని అందించాలనే సంకల్పంతో బ్యారేజీలు, రిజర్వాయర్లు, సొరంగ మార్గాలు, కాలువలు కలిపి నిర్మించిన ప్రాజెక్టుపై తప్పుడు ప్రచారం చేస్తూ, లక్షల కోట్ల అవినీతి జరిగిందని చెప్పడం సరైంది కాదు. వాస్తవానికి ఇది ఎంతో పెద్ద ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టు, దాని విస్తీర్ణం, నిర్మాణం, ప్రయోజనాలు చూసినప్పుడు ఖర్చులు సహజంగానే పెద్దవిగా ఉంటాయి. ఇప్పటి ప్రభుత్వం ఈ ప్రాజెక్టులపై విమర్శలు మాని, సద్వినియోగం చేసుకుని రైతులకు మరింత మేలు చేయడంపై దృష్టి పెట్టాలి. ప్రాజెక్టులు కూలిపోవాలని ఆశించడం కాదు, వాటిని బలోపేతం చేయడం ప్రభుత్వ బాధ్యతని, 2014 నుండి రైతులు రికార్డు స్థాయిలో పంటలు పండించారు. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పరిస్థితి మారిపోయింది. పాలమూరు బిడ్డనని చెప్పుకునే ముఖ్యమంత్రి ఆ ప్రాంతానికి సంబంధించిన ప్రాజెక్టులపై దృష్టి పెట్టడం లేదని, మేడిగడ్డ బ్యారేజీలో దెబ్బతిన్న భాగాలను మరమ్మతులు చేసి రైతులకు నీళ్లు అందించి, ప్రతి చెరువును నింపి, రైతుల పంటలకు నీటి భరోసా కల్పించాలని కోరారు.



# ఉస్మానియాలో మెరిసిన యువ ప్రతిభ

## యువతకు ఆదర్శంగా నిలిచిన డా. రామగిరి శేఖర్



**మందమర్రి, ఏప్రిల్ 23 (క్రైమ్ మిర్రర్):** కష్టపడి చదివితే సాధ్యం కానిదేమీ లేదని సారంగపల్లి గ్రామానికి చెందిన యువకుడు డా. రామగిరి శేఖర్ నిరూపించారు. పేద రైతు కూలి కుటుంబం నుంచి వచ్చిన ఆయన,పట్టుదలతో ఉన్నత విద్యలో అరుదైన ఘనత సాధించి పీహెచ్‌డీ పూర్తి చేశారు. మందమర్రి మండలం సారంగపల్లి గ్రామానికి చెందిన రామగిరి లింగయ్య, రత్న దంపతుల కుమారుడైన శేఖర్ చిన్ననాటి నుంచే చదువుపై ఆసక్తి పెంచుకున్నారు. కుటుంబ ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూనే కష్టపడి చదువుకుంటూ ఉన్నత లక్ష్యాల వైపు అడుగులు వేశారు. తెలంగాణలోని ప్రతిష్టాత్మక ఉస్మానియా యూనివర్సిటీ లో బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగంలో ప్రొఫెసర్ ఆర్. వెంకటేశ్వర్లు మార్గదర్శకత్వంలో ఆయన పీహెచ్‌డీని విజయవంతంగా పూర్తి చేశారు. సమాజంలో సమానత్వం కోసం పోరాడిన బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని విద్యారంగంలో ముందుకు సాగిన ఆయన సాధన ప్రత్యేకంగా నిలిచింది. సాధారణ కుటుంబంలో జన్మించి అసాధారణ లక్ష్యాన్ని చేరుకున్న డా. శేఖర్ విజయగాథ యువతకు ప్రేరణగా నిలుస్తోందని గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు తల్లిదండ్రులు,గ్రామ పెద్దలు, యువకులు అభినందనలు తెలిపారు.

# చిట్కుల్‌లో తల్లిదండ్రుల సమావేశం
## విద్యార్థుల భద్రతపై అవగాహన

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 23:** సంగారెడ్డి జిల్లా, ఇస్నాపూర్ మున్సిపాలిటీ చిట్కుల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రిన్సిపాల్ శాంత ఆధ్వర్యంలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. వేసవి సెలవులు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థుల భద్రత, అభివృద్ధిపై ప్రత్యేకంగా చర్చించారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు డప్పు రాజు పాల్గొని మాట్లాడారు. వేసవి సెలవుల్లో విద్యార్థులను తల్లిదండ్రులు జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. ముఖ్యంగా సెల్ ఫోన్ వినియోగాన్ని నియంత్రించాలని, కొంతమంది విద్యార్థులు ఫోన్ల వల్ల మోసాలకు గురవడం, చెడు అలవాట్లకు లోనవడం జరుగుతుందని తెలిపారు. అలాగే వేసవికాలంలో చెరువులు, కుంటల వద్దకు వెళ్లి ప్రమాదాలకు గురయ్యే అవకాశముందని, అలాంటి ఘటనలు జరగకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుని చదువులో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రోగ్రెస్ రిపోర్టులు, ప్రశంస పత్రాలు అందజేశారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు "బెస్ట్ స్టూడెంట్" అవార్డులు కూడా ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, చిట్కుల్ గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



# కేకే కమిటీ యొక్క విధి విధానాలు అస్తవ్యస్తంగా ఉన్నాయి

**మా సంఘము యొక్క సెక్రటేరియట్ ముట్టడి ఫలితమే కేకే కమిటీ నిర్మాణం లితెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె వి కృష్ణారావు**



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా:** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె వి కృష్ణారావు పాల్గొని మాట్లాడారు . తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమం ఫలితమే ఈ కేకే కమిటీ నిర్మాణం . కేకే కమిటీ యొక్క విధి విధానాలు అస్తవ్యస్తంగా ఉన్నాయని కొంతమందికి ప్రోత్సాహంగా మరి కొందరికి మానసిక క్షోభ గురి చేసే విధంగా ఉందని ఆ కమిటీకి కాలపరిమితి , చట్టబద్ధత ఉండాలని కమిటీని గుర్తించే విధానం కూడా ఏ బి సి గా గుర్తించి ఏ క్యాటగిరిలో సకల సమ్మె ఉద్యమంలో పాల్గొన్న వారిలో వికలాంగులు , ఉద్యమకారులు ఉండాలి , బి క్యాటగిరిలో జైలు జీవితం అనుభవించిన వాళ్లు , కేసులు ఉన్నా వాళ్లు , సి క్యాటగిరిలో బైండెవరు కేసులు , ఉద్యమ సంఘం నాయకులు , ఫోటో వీడియో క్లిప్పింగులు , ఆడియో వీడియో క్లిప్పింగులు బట్టి గుర్తించి జీవో రిలీజ్ చేయాలి . ఉద్యమకారులు అందరికి న్యాయం చెయ్యాలి . ఏసి రూములలో కూర్చుని మాట్లాడుకోవడం కాదు డైరెక్ట్ గా ఉద్యమ నేతలు దగ్గరికి వెళ్లి అభిప్రాయ సేకరణ చేసి నికాసమైన ఉద్యమకారులను గుర్తించి వారికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి . తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి ఐడెంటి కార్డు , ప్రతినెల స్వతంత్ర సమరయోధులకు ఇస్తున్నట్లు 25 వేల పెన్షన్ , 250 గజాల స్థలం ఇంటి నిర్మాణం కోసం పది లక్షలు మరియు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి . ఉద్యమాల్లో పాల్గొన్న విద్యార్థులకు 5% వారికి లేకపోతే వారి కుటుంబాలకు రిజర్వేషన్ కల్పించాలని పేర్కొన్నారు . ఉమ్మడి ఖమ్మం జిల్లా కమిటీ , ఖమ్మం జిల్లా కమిటీ , నియోజకవర్గ కమిటీ లు వేశారు . ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు గుంతేటి వీరభద్రం , వైస్ చైర్మన్ బచ్చుల పద్మాచారి , వర్కింగ్ చైర్మన్ బత్తినీ మధు గౌడ్ , కోఆర్డినేటర్ గా కోడిరెక్కఉమాశంకర్ ,కో చైర్మన్ గా లింగన బోయిన సతీష్ ,బాలిని భాస్కర్ రెడ్డి , బొబ్బిలి భరత్ చంద్ర , బురాన్ , ఆసిఫ్ , మోత్కురి వెంకటాచారి , గాజుల రవి కుమార్ , కామన అనంత లక్ష్మి , నల్ల స్వరూప రెడ్డి , కమలమ్మ తదితరులు పాల్గొన్నారు .

# సమస్యలపై వెంటనే స్పందించండి

**మందమర్రిలో జీఎం రాధాకృష్ణ సమీక్ష**



**మందమర్రి, ఏప్రిల్ 23 (క్రైమ్ మిర్రర్ ):** మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ గురువారం ఏరియా పర్సనల్ విభాగం,గనుల సంక్షేమ అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. స్థానిక జనరల్ మేనేజర్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఏరియా డీజీఎం (పర్సనల్) సి. హెచ్. అశోక్‌తో పాటు వివిధ గనుల సంక్షేమ అధికారులు పాల్గొన్నారు. ఉద్యోగుల వ్యక్తిగత పని,సంబంధిత సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జీఎం రాధాకృష్ణ సూచించారు. పర్సనల్ విభాగంలో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను వేగవంతంగా పూర్తి చేసి, ఉద్యోగులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు అందే మెడికల్ సదుపాయాలు,ఇన్సూరెన్స్ క్లెయిమ్‌లు,టెర్మినల్ బెనిఫిట్స్ విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని జీఎం స్పష్టం చేశారు. ఈ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ సందర్భంగా డీజీఎం (పర్సనల్) సి. హెచ్. అశోక్ మాట్లాడుతూ,జీఎం ఆదేశాల మేరకు పర్సనల్ విభాగం ఉద్యోగుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో డీజీఎం ఐఈడీ కిరణ్,సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణతో పాటు మందమర్రి ఏరియాలోని వివిధ గనుల సంక్షేమ అధికారులు, పర్సనల్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 23:** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని భారతి నగర్ డివిజన్ పాత ఎంఐజీ కాలనీలో ఈ రోజు నిర్వహించిన చలివేంద్రం కార్యక్రమాన్ని భారతి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ప్రారంభించారు. ఈ చలివేంద్రాన్ని భాస్కర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సింధు ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ... వేసవి తీవ్రత దృష్ట్యా ప్రజలకు తాగునీరు అందించడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని, ప్రజలకు ఉపశమనం కలిగిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

